పత్రికాప్రకటన కాకినాడ, జూలై 30, 2019.

వసతి గృహాల్లో సౌకర్యాల మెరుగుదలకు చర్యలు.

మౌలిక సదుయాల కల్పనకు 7.53 కట్లు నిధులు కేటాయింపు.

-- జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో కలక్టర్ మురళీధర్ రెడ్డి.

జిల్లాలో సాంఘిక సంక్షేమశాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మరియు ఇతర శాఖల ఆధీనంలో పని చేస్తున్న వసతి గృహాల సౌకర్యాల మెరుగుదల కోసం చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారంనాడు కలక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా ప్రమాణాలు పెంపుదలలో భాగంగా వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్ధులకు కనీస సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులను చేపడుతున్నామని అన్నారు. ఈ పనుల్లో భాగంగా వివిధ వసతి గృహాల్లో స్టడీ ప్లాట్ ఫామ్స్, కంపౌండ్ వాల్స్, కిటికీలు, తలుపులు మరమ్మత్తులు, కిచెస్ , డైనింగ్ హాల్ పెయింటింగ్, వైట్ వాష్, డ్రైనేజీల మరమ్మత్తులు వంటి పనులు చేపడుతామని అన్నారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 88 వసతి గృహాలు, 19 గురుకుల పాఠశాలలు పని చేస్తున్నాయని , వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 40 వసతి గృహాలు, 3 గురుకుల పాఠశాలలు పని చేస్తున్నాయని అన్నారు. అదే విధంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 125 వసతి గృహాలు, 19 గురుకుల పాఠశాలలు పని చేస్తున్నాయని అన్నారు. ఈ వసతి గృహాల మరమ్మత్తులకు బడ్జెట్ లో ఇప్పటికే 7.53 కోట్లు కేటాయించారని, వివిధ పనులు చేపట్టడానికి 9.29 కోట్ల వ్యయంతో అంచనాలు ఇప్పటికే రూపొందించడం జరిగిందని కలక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ వసతి గృహాలకు అవసరమైన సదుపాయాల కల్పనకు అందుబాటులో వున్న నిధులతో ప నులను వెంటనే ప్రారంభించాలని కలక్టర్ సూచించారు. 5 లక్షలు దాటిన పనులకు టెండర్ల ద్వారా పనులు ఖరారు చేయాలని, ఈ పనులు పారదర్శకతతో చేయడంతోపాటు నాణ్యత కలిగి వుండాలని కలక్టర్ సూచించారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో జిల్లా పరిషత్ పాఠశాలలో తగినంత మంది విద్యార్థులు లేకపోతే ఈ విద్యార్ధులను

గిరిజన సంక్షేమ శాఖకు బదిలీ చేయాలని ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కలక్టర్ సూచించారు. వసతి గృహాల్లో టాయిలెట్స్ సదుపాయం కల్పనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 197 వసతి గృహాల్లో 3.94 కోట్లతో, పట్టణ ప్రాంతంలోని 29 వసతి గృహాల్లో టాయిలెట్స్ కోసం 1.84 కోట్లు మంజూరు చేసినట్లు కలక్టర్ తెలిపారు. జిల్లాలోని వసతి గృహాల్లో ఇతర మౌలిక సదుపాయాల కోసం సి.ఎస్.ఆర్. నిధులు వినియోగం, దాతల సహకారం మరియు మేజర్ కాంట్రాక్టర్లకు ఈ పనులను అప్పగించే చర్యలను చేపట్టనున్నట్లు కలక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జేసి-2 జి.రాజకుమారి, డిపిఓ ఎస్.వి.నాగేశ్వర్ నాయక్, సిపిఓ రత్నాకర్ బాబు, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల డిడిలు శోభారాణి, యం.సరస్వతి, గురుకుల పాఠశాల కన్వీనర్ సుధారాణి, ఐసిడిఎస్ పిడి సుఖ జీవన్ బాబు, బిసి వెల్ఫేర్ ఇడి ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు .